
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

9వ పాఠం నవంబరు 22-28

# వాగ్దానములకు వారసులు, బందీలైయుండియు నిరీక్షణగలవారు

## సబ్బాతు మధ్యాహ్నము : నవంబరు 22

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆదికాం. 3:17-24; ద్వితియో 6:3; యెహోషువ 13:1-7; హెబ్రీ 12:28; లేవి కా. 25:1-5; 8-13; యెహెజ్కేలు 37:14, 25.**

**కంఠతవచనం : "బంధకములలో పడియుండియు నిరీక్షణ గల వారలారా, మీ కోటను మరల ప్రవేశించుడి, రెండంతలుగా మీకు మేలు చేసెదనని నేడు నేను మీకు తెలియజేయుచున్నాను" (జెకర్యా 9:12).**

యెహోషువ 13–21లో గుర్తింపు పొందిన భౌగోళిక సరిహద్దుల వివరములతో కూడిన ఒక పొడవాటి జాబితా కనిపిస్తుంది. ఆ జాబితా ప్రకారము పరిశీలించినట్లయితే ఇశ్రాయేలీయుల యొక్క గోత్రములకు విభజించియిచ్చిన వాగ్దాన దేశములోని వివరములున్నవి. ఈ జాబితాలలో పొందుపరచబడిన వివరములు నేటి నవీన మానవునికి అసందర్భమైనవి లేక అనవసరమైన సమాచారముగా అనిపించవచ్చును. అయితే నేటికిని ప్రాధాన్యత సంతరించుకున్న వాగ్దాన దేశమును గూర్చి వేదాంతపరమైన అవగాహనను కలిగించుటకు విభజింపబడిన ఆ భూమి వ్యవహారములు సహాయపడుతున్నాయి. భూవిభజనకు సంబంధించిన యదార్ధమైన ఆ జాబితాల ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులకు, ఆ భూమిని వాగ్దానముగా పొందుట ఒక కలవంటిది కాదని గుర్తించుటకును, ఆ భూమి వారికి చాలా నిర్దిష్టమైన కొలతల రూపములో వాగ్దానము ద్వారా ఇవ్వబడెను. దానిని వారు సంపాదించుకొనుటకు ఆ వాగ్దానము ఒక వాస్తవరూపమును దాల్చుటకు వారు చేయవలసిన కృషి కూడా ఉంది. అవును దేవుడు కానాను దేశమును ఇశ్రాయేలు ప్రజలకు వారసత్వముగా ఇవ్వాలనునది దేవుని యొక్క ప్రణాళికలో భాగమైయున్నది. అది వారి పితరులకు వాగ్దానము చేయబడినదై నందున దానియొక్క నెరవేర్పునకు గుర్తుగా ఇప్పుడు అది ఇశ్రాయేలు జనాంగమునకు ఒక వరముగా దొరికినది.

"ఇదిగో ఆ దేశమును మీకు అప్పగించితిని. మీరు వెళ్ళి యెహోవా పితరులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకును వారి తరువాత వారి సంతానమునకును ఇచ్చెదనని నేను ప్రమాణము చేసిన దేశమును స్వాధీనపరచుకొనుడి" (ద్వితియో 1:8) అయితే ఇశ్రాయేలు ప్రజలు కూడా వారికి విధింపబడిన బాధ్యతల ప్రకారము దాని స్వతంత్రించుకొనుటకు ప్రయాసపడవలసి యుండెను.

వాగ్దానము చేయబడిన కనాను దేశమునకు సంబంధించిన కొన్ని వేదాంతపరమైన భావములను గూర్చి మరియు వాటి యొక్క అంతర్లీనముగా యేసునందు నెరవేరిన వాగ్దానముల యొక్క ఆధ్యాత్మిక విషయములను ఈ వారము మనము అధ్యయనం చేయబోవుచున్నాము.

– నవంబరు 29, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం నవంబరు 23

## ఏదెను మరియు కానాను

**ఆదికాండ 2:15 మరియు ఆదికా 3:17-24 చదువుడి. ఆది తల్లిదండ్రులు పాపములో పడిపోయిన తరువాత వారు నివసించుచున్న స్థలమునకు సంబంధించిన పర్యవసానములు ఏమిటి?**

ఈ లోకము సృష్టింపబడినప్పుడు ఆది తల్లిదండ్రులైన ఆదామవ్వలు సమృద్ధియు మరియు సౌందర్యముల కలయికతో రూపొందించబడిన పరిపూర్ణమైన వాతావరణము లేక పరిసరాలలో దేవుడు వారికి నివాసమును ఏర్పాటు చేసెను. మొదటి మానవ జంట యొక్క భౌతిక అవసరములకు అనుగుణ్యముగాను వారు సంచరించుటకు వారి సృష్టికర్తను కలుసుకొనుటకు చక్కటి అనువైన విశాలమైన స్థలములో నివాసమున్నారు. దేవుడు మాట్లాడిన మాటల ద్వారా ఆదామవ్వలు అనేక విషయాలు నేర్చుకొనుటయే గాక, దానికి తోడుగా ఏదెను వనము కూడా వారు అనేక విషయాలు నేర్చుకొనుటకు కేంద్రముగా నిలిచియుండెను. ఆ వనములో దేవుని యొక్క స్వభావమును గూర్చిన పరిజ్ఞానమును ప్రధానముగా తెలిసికోగలిగారు. ఆదామవ్వల జీవితము విషయమై ఆయన ఏమి కోరుకున్నాడో లేక వారి యెడల ఆయన లక్ష్యమేమిటో కూడా గ్రహించగలిగారు. అందుచేత సృష్టికర్తతో ఆదామవ్వలకున్న నమ్మకముతో కూడిన బాంధవ్యమును వారు త్రెంచివేసినపుడు ఏదెను వనముతో వారికున్న బాంధవ్యములో కూడా మార్పు వచ్చినది. దేవునికిని, వారికిని (ఆదామవ్వలకు) మధ్య ఉన్న బాంధవ్యము తెగిపోయినదనుటకు సూచనగా వారు ఏదెను వనమును విడువ వలసి వచ్చెను. దేవుడు వారికిచ్చిన భూభాగమును పోగొట్టుకున్నారు. ఆవిధముగా ఏదెను వనము సమృద్ధియైన జీవమునకు చిహ్నముగా నిలిచిపోయెను. ఏదెను వనము యొక్క ఉద్దేశమును దానికి నమూనాగా పరిగణింపబడిన వాగ్దాన భూమిని (వాగ్దాన దేశమును) గూర్చి అధ్యయనము చేయుట ద్వారా తిరిగి కనుగొనబోవుచున్నాము.

**వాగ్దాన దేశమును గురించి పితరులు ఏవిధముగా గ్రహించగలిగారు? (ఆదికాం 13:14,15; ఆదికాం 26:3, 24; ఆదికాం 28:13 చూడుడి. సెవెంతు డే ఎడ్వంటిస్టు క్రైస్తవులమైన మనము వాగ్దానములకు వారసులముగా జీవించాలి అంటే, మీ ఉద్దేశములో దాని అర్థము ఏమిటి (హెబ్రీ 6:11-15)?.**

..........................................................................................

దేవుడు అబ్రహాముకు చూపించిన దేశములోనికి ప్రవేశించినప్పుడు, విశ్వాసము ద్వారా ఆ భూమి అతనికి, అతని సంతతి వారికి (వారసులకు) వాగ్దాన భూమిగా పరిగణింపబడెను. 400 సంవత్సరములు వాగ్దాన భూమిగా అది ఉండిపోయెను. పితరులుగా ఆ భూమిని వారి సొంతము చేసుకొనలేదు. ఆ భూమిని వారి పిల్లలకు వారసత్వముగా ఇచ్చుటకు మాత్రమే వారిది గాని, నిజముగా అది వారి సొంతముకాదు. నిజముగా అది దేవునిది. ఏదెను వనము ఏవిధముగా దేవునికి చెందినదో, అదేవిధముగా వాగ్దాన దేశము

కూడా దేవునికి చెందినదే. ఏదెను వనముపై ఆదామవ్వలు హక్కును పొందుటకు ఏమి చేయలేదో అదేవిధముగా ఇశ్రాయేలీయులు కూడా ఆ వాగ్దాన దేశమును సొంతము చేసుకొనుటకు, హక్కుగా భావించుటకు వారు కూడా ఏమియు చేయలేదు. దేవుడు తానే ప్రథమ ప్రయత్నము చేసి ఇశ్రాయేలీయులకు వాగ్దాన దేశమును ఒక బహుమానముగా ఇచ్చెను. ఆ భూమిపై ఇశ్రాయేలీయులకు స్వయం సిద్ధమైన హక్కు లేదు (ద్వితియో 9:4–6) అది కేవలం దేవుని యొక్క కృపను బట్టి, ఇశ్రాయేలీయులు ఆ భూమిని పొంద గల్గిరి.

పితరులకు దేవుడిచ్చినవాగ్దానమును బట్టి అది నెరవేరు వరకు వారసులుగా ఉన్నారు. మనము క్రీస్తును వెంబడించేవారముగా, వారికన్నా మేలైన వాగ్దానములకు వారసులమయ్యాము (హెబ్రీ 8:6). విశ్వాసము చేతను ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొనిన వారిని పోలి నడుచుకొనుట ద్వారా క్రీస్తు మనకు ఇచ్చిన వాగ్దానములు మన యెడలను నెరవేరును (హెబ్రీ 6:12).

**సోమవారం** **నవంబరు 24**

## ఒక వరముగా వాగ్దాన దేశము

**నిర్గమ 3:8; లేవీ 20:22; 25:23; సంఖ్యా 13:27; ద్వితియో 4:1,25,26; ద్వితియో 6:3; కీర్తన 24:1 చదువుడి. దేవునికి ఇశ్రాయేలు మరియు వాగ్దాన దేశమునకు మధ్య ఉన్న ప్రత్యేక బాంధవ్యము ఏమిటి?**

భూమి ఒక అతిప్రాథమిక స్థాయిలో ఒక దేశమునకు భౌతిక గుర్తింపును ఇస్తుంది. ఒక దేశమును కనుగొనుట ద్వారా ఆ దేశములోని భూమి యొక్క విస్తీర్ణముతో పాటు ఆ దేశములో అవలంబించే జీవన శైలి కూడా వెలుగులోకి వస్తుంది. బానిసలకు మూలములుండవు. వారు ఏ ప్రాంతమునకు చెందిన వారో ఎవరికి తెలియదు. అయితే వారు కష్టపడిచేసే పనుల యొక్క ఫలితములను వేరే వారెవరో అనుభవిస్తారు. ఎవరికైనా భూమి ఉన్నదంటే అది స్వేచ్ఛ స్వాతంత్ర్యమునకు అర్థము. దేవునిచేత ఎన్నుకొనబడిన ప్రజల యొక్క గుర్తింపు వారు నివసించుచున్న దేశముతో చాలా బలముగా జత చేయబడియున్నది.

దేవునికి ఇశ్రాయేలు ప్రజలు మరియు దేవుడు వారికి వాగ్దానము చేసిన దేశము లేక భూమికి మధ్య ఒక ప్రత్యేక బాంధవ్యము ఉన్నది. ఇశ్రాయేలీయులు వారు నివాసములను ఏర్పాటు చేసుకున్న దేశమును దేవుడు ఒక బహుమానముగా ఇచ్చాడు. ఆ భూమి వారికి వరముగా ఇస్తూ, వేరే వారికి అన్యాక్రాంతము చేయుట గాని మార్చుకొనుటకు గాని హక్కు లేని విధముగా అనుగ్రహించెను. యావెహ్‌తో ఇశ్రాయేలీయుల నిబంధన బాంధవ్యములో కొనసాగినంత కాలము ఎన్నిక చేయబడిన ఆ జనాంగము ఆ భూమిని వారికి సొంతమైనదిగా అనుభవించవచ్చును. నిబంధనలో ఉన్న అన్ని అంశాలను గౌరవించాలి. వేరొక మాటలో దేవుని ఆశీర్వాదాలు లేనిచో వారికనుగ్రహించబడిన భూమి వారిది కాదు.

అదే సమయములో దేవుడు వారికి భూమిని నేత్ర కటకమువలె ఇచ్చి ఆ భూమి ద్వారా వారు దేవునిని లోతుగా అర్ధము చేసుకొనుటకు ప్రయత్నించాలి. ఇశ్రాయేలీయులు ఆ భూమిలో జీవించుచుండగా, వారికి నమ్మకమైన వాగ్దానమును నెరవేర్చే విశ్వాస్యత గల దేవుని ఎల్లపుడు అది గుర్తు చేస్తుంది. దేవుడు తనంతట తాను ముందుగానే తలంచనిచో ఇశ్రాయేలీయులు గాని ఆ భూమి గాని ఉనికిలో ఉండేది కాదు. దేవుడే వారి ఉనికికి మూలం, పునాదియైయున్నాడు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నివసించినపుడు, ఆ దేశమందున్న నైలునది వ్యవసాయము చేసుకొనుటకు, నీటిపారుదల వ్యవస్థతతో పాటు వారి బ్రతుకు తెరువుకు ఎట్టి సమస్యలేదు. అయితే కానాను దేశము దానికి విరుద్ధమైన వాతావరణము కలిగినది. కానాను దేశములో విస్తారముగా పంటలు పండుటకు వారు వర్షము మీద ఆధారపడిరి. ఆ వాతావరణము దేవుని స్వాధీనములోనే ఉన్నది. ఆవిధముగా వారు దేవుని మీద ఆధారపడవలసి యుందని నిరంతరము వారు నివసించుచున్న భూమి గుర్తు చేస్తుంది.

యావెహ్ యొద్ద నుండి ఇశ్రాయేలీయులు కానాను దేశమును ఒక వరముగా అందుకున్నను చివరికి దేవుడు తానే స్వయముగా భూమికి ఇశ్రాయేలీయులకు ఇంకా విస్తరించి నవీన పదజాలము ప్రకారము సర్వమానవులు స్వజనులేగాని, పరదేశులు గాని, యాత్రికులేగాని అందరము దేవుని యొక్క అతిథులము (కీర్తన 24:1).

**1పేతురు 2:11 మరియు హెబ్రి 11:9-13 ప్రకారము "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో పునాదులుగల ఆ పట్టణము కొరకు ఎదురుచూచుచున్న జీవించుచున్న పరదేశులము మరియు యాత్రికులము అనగా వ్యక్తిగతముగా నీకు కలిగే అర్ధమేమి?**

**మంగళవారం** **నవంబరు 25**

## భూమిని కలిగియుండుట వలన ఎదురైన సవాలు

**యెహోషువ 13:1-7 చదువుడి. కానాను దేశమున ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన బహుమానమైనప్పటికిని, దానిని ఎదుర్కొనుటలో కొన్ని సవాళ్ళు ఏమిటి?**

ఉన్న సమాచారము ప్రకారము ఇశ్రాయేలీయులు అనేక శతాబ్దములు బానిసలుగా జీవించారు. వాగ్దాన భూమిని జయించుటకు, యుద్దములు చేయుటలో నైపుణ్యతలోపించినది. దేవుడు ఇశ్రాయేలీయులకు వాగ్దానము చేసిన ఆ భూమిని బానిసల యజమానులైన ఐగుప్తీయులకు యుద్ధ నైపుణ్యము మరియు ఆ యుద్ధములతో సైనికదళములున్నప్పటికి, ఆ భూభాగములను శాశ్వతముగా స్వాధీనపర్చుకోలేకపోయారు. కనాను దేశములోని పట్టణాలు బలమైన ప్రాకారములు కలిగియున్నవి. ఒకప్పుడు బానిసలు ఏ దేశములో బ్రతికారో ఆ దేశ యజమానులు కూడా ఓడించలేని ఈ దేశమును ఇప్పుడు ఆ బానిసలను యుద్ధము చేసి దానిని జయించి స్వాధీనపరచుకొనమని పంపబడిరి. ఆ దేశమును ఎప్పటికైనా స్వాధీపర్చుకొనవలెనంటే, అది కేవలం దేవుని యొక్క కృప వలననే తప్ప ఇశ్రాయేలీయుల యొక్క సొంత బలముతో జరిగే పని కాదు.

యెహోషువ 13-21వ అధ్యాయమువలరకు, ఇశ్రాయేలీయుల వివిధ గోత్రములకు ఆ వాగ్దాన దేశమును విభజించి పంచిన వివరములున్నవి. ఇశ్రాయేలీయుల ఆయా తెగలకు పంచి పెట్టబడిన ఈ భూవివరములు వారి స్వాధీనములో ఉన్న భూమిని గూర్చి తెల్పుటయే గాక వారింకను స్వాధీనపరచుకొనవలసిన ఆ దేశములో మిగిలిపోయిన భూమిని గూర్చి కూడా వివరించినది. దేవుడు ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా ఇచ్చిన ఆ దేశములో సురక్షితముగా జీవించగల్గుదురు. ఆ వాగ్దాన దేశము దేవుని సొంతము కాబట్టి ఆయన యాజమాన్యము క్రింద ఇశ్రాయేలీయులే న్యాయమైన, క్రమమైన శాస్త్రసమ్మతమైన కౌలుదారులుగా గుర్తింపబడిరి. అయినప్పటికి దీనంతటికి వెనుక వున్న దేవుని పక్షమున ఆయన ఆరంభించిన ప్రథమ ప్రయత్నమునకు తోడుగా సమానమైన రీతిలో మానవ ప్రతిస్పందన ఉండితీరాలి. కనానీయులను ఏ రీతిగా వారి స్వాధీనములో ఉన్న భూమి నుండి తొలగింపబడిన వివరములు యెహోషువ గ్రంథములోని మొదటి సగభాగము చూపించుచుండగా, అదే గ్రంథము యొక్క రెండవ సగ భాగము ఇశ్రాయేలీయులు ఆ దేశము వారి ఆధీనములోనికి తీసుకొని ఏవిధముగా నివాసములు ఏర్పాటు చేసుకొని పరిష్కరించుకున్నారో అనే వివరాలు చూపిస్తుంది.

ఇశ్రాయేలీయులు సాధించిన ఈ క్లిష్టమైన విజయము, మన రక్షణ యొక్క క్రియాశీల శక్తిని తేటపరచుచున్నది. ఇశ్రాయేలీయుల వలెనే, మనము మన కూడా మన రక్షణను సంపాదించుకొనుటకు ఏమి చేయలేము (ఎఫెసి 2:8,9) ఇశ్రాయేలీయులకు ఆ వాగ్దాన దేశమును ఒక బహుమానముగా దేవుడు వారితో ఉన్న నిబంధన బాంధవ్యమును ఆధారము చేసుకొని ఇచ్చినట్లుగా మనకు కూడా ఒక బహుమానముగా దేవుడు మనకు రక్షణనుగ్రహిస్తున్నాడు. ఇశ్రాయేలీయులు ఆ దేశమును బహుమతిగా పొందుటకు ఎట్టి యోగ్యతను వారు సంపాదించుకొనలేదు. (ద్వితియో 9:5 చూడుడి).

ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన ఆ బహుమానముతో పాటు, ఆ దేశములో జీవించుటకు వారు గైకొనవలసిన బాధ్యతలను కూడా నెరవేర్చిరి. మనము దేవుని రాజ్య పౌరులముగా ఎంచబడుటకు, పరిశుద్ధపర్చబడే ప్రక్రియ ద్వారా దేవుని నియమాలకు ప్రేమ పూర్వకముగా విధేయత చూపుచూ జీవించాలి. ఇశ్రాయేలీయుల విషయము మరియు మన రక్షణ విషయము, ఈ రెండూ ఒకటే కాకున్న, కృప ద్వారా రక్షణ అనుగ్రహింపబడుట అనేది రెండు వర్గాలకు ఒకటే. మనకొక అద్భుత బహుమానమివ్వబడెను. దానియెడల శ్రద్ధ చూపనిచో దానిని కోల్పోతాము. **వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనేటప్పుడు ఎదురైన**

**సవాళ్ళ వంటివి నేడు అలాంటి సవాళ్ళే ఎదురైనపుడు క్రైస్తవులముగా ఏవిధముగా ఎదుర్కొనగలము? (ఫిలిప్పీ 2:12; హెబ్రీ 12:28 చూడుడి).**

**బుధవారం** **నవంబరు 26**

**సునాద కాలము**

దేవుని ప్రజలుగా ఇశ్రాయేలీయులకు నివాసముండుటకు ఇవ్వబడిన భూమి ఒక కేంద్ర స్థానముగా ఉన్నది. ఆ భూమినంతటిని ఒకే భూభాగముగా చూపించకుండా గోత్రములు, తెగలు, కుటుంబాల వారీగా విడదీయబడెను (సంఖ్యా 34:13–18) ఆ విధముగా విడదీయుట వలన, భూమి మొత్తముగా ఉన్నట్లయితే, అదేదో కొంతమంది పేరుగాంచిన వ్యక్తుల చేతులలోకి వెళ్ళిపోవును.

**లేవి 25:1–5, 8–13 చదువుడి. విశ్రాంతి సంవత్సరము మరియు సునాదన సంవత్సరము యొక్క లక్ష్యము ఏమిటి?**

ఐగుప్తు దేశములోని పౌరులు ఒక క్రమపద్ధతిలో వారి భూమిని పోగొట్టుకొని ఫరోకు దాసులుగా మారిపోవలసిన పరిస్థితులకు విరుద్ధముగా ఇశ్రాయేలీయుల యెడల దేవుని యొక్క ఉద్దేశము ఏమిటంటే, వారు ఎట్టి గడువులేకుండా, నిరవధికంగా ఎప్పటికి వారి వారసత్వమును కోల్పోకూడదు. ప్రప్రధముగా ఎవరికైతే, ఏ కుటుంబమునకు భూమి కేటాయించబడెనో అట్టి వారి నుండి ఆ భూమి వేరే తెగవారికి బదిలీచేయకూడదు. నిజానికి దేవుని ప్రణాళిక ప్రకారము భూమిని ఎవ్వరూ ఇతరులకు అమ్మకూడదు. మరుసటి సునాదకాలము వచ్చు వరకు ఇంకా ఎన్ని సంవత్సరాలు మిగిలి యున్నవో, అన్ని సంవత్సరములకే కౌలుకు ఇచ్చుకొనవచ్చును. అందుచేత ఎవరైనా ఒకరు అతని వాటాకు చెందిన భూమిని మరుసటి సునాదకాలము వరకు మాత్రమే అమ్ముకొనవచ్చును. ఒక వ్యక్తి భూమిని అమ్మాలనుకుంటే అమ్మే వ్యక్తి యొక్క బంధువు మాత్రమే దానిని కొనాలి. దానిని అమ్మిన వ్యక్తి లేక అతని బంధువు ఆ భూమిని సునాద కాలమునకు ముందే విడుదల చేయవచ్చును. (లేవి 25:25).

భూమిని వివిధ గోత్రములకు పంచిపెట్టుట దేవుని హృదయమునకు చెందిన విషయము. ఆయన మన పరలోకపు తండ్రిగా తన బిడ్డల యెడల వారికన్నా కొంచెము తక్కువ స్థాయిలో ఉన్న వారిపై దయ గలిగి ఉదార స్వభావముతో వ్యవహరించాలని దేవుని ఉద్దేశము. అందుచేత ప్రతి ఏడవ సంవత్సరము ఆ భూమి యొక్క హక్కు దారుడు దానిని ఇతరులకు అమ్మినను, ఏడవ సంవత్సర కాలములో అది ఫలించిన ఫలములను అతడు అనుభవించుటకు అనుమతించబడెను.

భూమి మీద యజమాన్యపు హక్కు ప్రతి ఇశ్రాయేలీయునికి చట్టము ద్వారా ఇవ్వబడెను. దానిని కొన్ని పరిస్థితుల్లో ఇతరులకు కౌలు కిచ్చినా, అమ్మి వేసినా తిరిగి ఆ భూమిని తన సొంతమునకు పొందుకునే హక్కు కల్పించబడెను. ఆవిధంగా ఆ మనుష్యుడు నూతన ఆరంభమును ఆరంభించవచ్చును.

ముఖ్యముగా ఇందులో దాగియున్న శుభవార్త ఏమంటే ధనికునికి, పేద వానికి మధ్య ఉన్న తేడా, యజమానికి, పనివానికి మధ్య గల తేడాలను, యోగ్యత కలిగిన వానికి, అయోగ్యులకు మధ్యగల తేడాలు తుడిచి పెట్టాలి. అందరికి దేవుని కృప అవసరము కావున అందరూ ఒకే కోవకు చెందినవారుగా జీవించాలని గుర్తించాలి.

దేవుడు నియమించిన జీవిత విధానము, ఇశ్రాలీయులు నిర్లక్ష్యము చేసినందున, శతాబ్దాల తరబడి హెచ్చరికలు జారీ చేసినా విననందున, వారు స్వాధీనపర్చుకున్న భూమిని వదులుకోవడం జరిగింది (2దినవృ 36:20,21).

**ఇశ్రాయేలీయులకు భూమిని కేటాయించిన నియమములు మరియు సబ్బాతు దేవుని దృష్టిలో ఉన్నవనియు, అందరూ సమానులే అనే విషయాన్ని ఏవిధముగా అర్థము చేసుకోవాలి? కొన్ని సమాజములలో పేరుకుపోయిన అవినీతి కార్యకలాపములకు 'తప్పు' అని చెప్పుటకు సబ్బాతు ఎట్లా సహాయపడును?**

**గురువారం** **నవంబరు 27**

## భూమి తిరిగి ఇచ్చి వేయబడెను

**యిర్మీయా 24:6; యిర్మీయా 31:16; యెహెజ్కేలు 11:17; యెహె 28:25;యెహె 37:14,25 చదువుడి. వాగ్దాన దేశమునకు ఇశ్రాయేలు ప్రజలు తిరిగి వస్తారని చేసిన వాగ్దానము ఏవిధముగా నెరవేరినది?**

బబులోను దేశములో బందీలుగా ఉన్నపుడు ఇశ్రాయేలీయులు వారి మూలములను కోల్పోయారనే వాస్తవముతో పాటు వారికి అనుగ్రహింపబడిన వాగ్దాన భూమిని అనుభవించాలంటే దేవునితో వారి బాంధవ్యము స్థిరముగా ఉండాలనే విషయము కూడా వారు గ్రహించారు. వారి పాపములను ఒప్పుకొని మారుమనస్సు పొంది, హృదయములతో దేవుని కొరకు చూచినప్పుడు, దేవుడు వారికిచ్చిన వాగ్దానమును మరొకసారి నెరవేర్చెను. వారిని పూర్వస్థితికి తీసుకొని వచ్చెననుటకు గుర్తుగా తిరిగి వాగ్దాన దేశమునకు దేవుడు తీసుకొనివచ్చెను. అప్పటికి కూడా వారు ఇతర దేశములో బందీలుగా ఉన్నప్పుడు కూడా ఆయన వారికి దేవుడని నిరూపించబడెను.

ఏదిఏమైన, ఆ వాగ్దాన భూమి శాశ్వతముగా ఇశ్రాయేలీయులదే అనే వాగ్దానము షరతులతో కూడినదైయున్నది. (ద్వితియో 28:63,64; యెహోషువ 23:13,15; 1రాజులు 9:7; 2రాజులు 17:23; యిర్మీయా 12:10-12) అదే విధముగా వారు బబులోను దేశములో బందీలుగా ఉన్న తరువాత తిరిగి వారి వాగ్దాన భూమికి చేరుకొని స్థిరపడి అభివృద్ధి చెందాలన్న షరతులు వర్తిస్తాయి. ఆ సమయములోనే పాతనిబంధన ప్రవక్తలు ఇశ్రాయేలు ప్రజలు భవిష్యత్తులో దావీదు గోత్రమునకు చెందిన రాజు ద్వారా తిరిగి వారి పూర్వస్థితికి తీసుకొని రాబడుదురు అని సూచించుట కూడా సంభవించినది. (యెషయా 9:6,7; జెకర్యా 9:9,16) ఈ వాగ్దానము యేసు యొక్క జీవితము, మరణము,

పునరుత్థానమునందు నెరవేరినది. ఆయన యందు మాత్రమే పురాతన ఇశ్రాయేలుకు చేసిన వాగ్దానములు కూడా నెరవేరును.

నూతన నిబంధనలో వాగ్దాన భూమిని గూర్చి వేరుగా పేర్కొనలేదు. అయితే ఒక్క విషయము మనకు చెప్పబడినది, ఏమనగా దేవుని వాగ్దానాలన్నియు యేసుక్రీస్తు ద్వారా నెరవేరినవి (2కొరింథి 1:20; రోమా 15:8) ఆవిధముగా క్రీస్తును బట్టి భూమిని గూర్చి తిరిగి అర్ధము చెప్పబడెను. అది ఇప్పుడు దేవుని ప్రణాళిక చొప్పున విశ్వాసులైన తన ప్రజలకు ఇక్కడ ఇప్పుడు (ఎఫెసి 2:6) మరియు దీని తరువాత అనుగ్రహించు దేవుని యొక్క ఆధ్యాత్మిక దీవెనలకు చిహ్నములుగా ఉన్నవి.

విశ్రాంతిని గూర్చి భూమి మీద సమృద్ధి కొరకు, క్షేమముగా జీవించుట కొరకు దేవుడు చేసిన వాగ్దానము చిట్టచివరిగా పాపము నుండి, దాని పర్యవసానములనుండి విమోచింపబడిన నూతన భూమిలో నెరవేరనైయున్నవి. ఆ భావముతో క్రైస్తవులముగా, మన నిరీక్షణ క్రీస్తు యొక్క వాగ్దానము మీద ఆధారము చేసుకొని అనగా ఆయన తిరిగి వచ్చిన తరువాత వెయ్యి సంవత్సరముల కాలముపాటు పరలోకము ఉండి, నూతన పర్చబడిన భూమి మీద ఆయన నిత్యరాజ్యమును స్థాపించబోవుచున్నాడని, దానిలో మనము జీవించబోవుచున్నామని గ్రహించుచున్నాము. ఆ రీతిగా భూమిని గూర్చి దేవుడు చేసిన వాగ్దానములన్నియు చివరిగా నెరవేరబోవుచున్నవి.

**యోహాను 14:1-3; తీతు 2:13; ప్రకటన 21:1-3 చదువుడి. ఈ వాక్యాలలో మనకు కనిపించే చివరి నిరీక్షణ ఏమిటి? ఇది నెరవేరుటకు యేసు యొక్క మరణము ఏవిధంగా మనకు అభయమునిస్తున్నది?**

**శుక్రవారం** **నవంబరు 28**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ 'మహా సంఘర్షణ'లోని "సంఘర్షణ సమాప్తమైనది పుటలు 672-678" చదువుడి.

ఆ పట్టణము యొక్క గుమ్మములగుండా మనములోనికి ప్రవేశించినపుడు శాశ్వతముగా మనము రక్షింపబడుదుము. అప్పుడు ఉత్సాహగానములు చేయుదుము. అయితే ఇది జరిగే వరకు అపొస్తలుడు ఇచ్చిన ఆదేశములను పాటించవలెను. "ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించుదుమను వాగ్దానము ఇంక నిలిచియుండగా, మీలో ఎవడైనను ఒకవేళ ఆ వాగ్దానమును పొందకుండ తప్పిపోవునేమో అని భయము కలిగి యుందము" (హెబ్రీ 4:1)

కానాను గూర్చిన జ్ఞానము ఉన్నప్పటికి, కీర్తనలను పాడినను కానానులో ప్రవేశిస్తామనే అభయముతో ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమిలోని ఆ ద్రాక్ష తోటలోనికి, ఒలీవల తోటలోనికి తీసుకురాలేదు గాని, వారు దానిని ఆక్రమించుకొనుట ద్వారా, అక్కడ ఏర్పరచిన

షరతులకులోబడి, దేవుని మీదున్న విశ్వాసమును చూపించుట ద్వారా ఆయన వాగ్దానములు వారి వాగ్దానాలుగా చేసుకొనెను – ఎలెన్ జి వైట్, యూత్స్ ఇన్‌స్ట్రక్టర్, ఫిబ్రవరి 17, 1898.

బైబిలులో రక్షింపబడిన వారి పితరుల స్వాస్థ్యమును “ఒక దేశము” అని పిలువబడెను (హెబ్రి 11:14–16). అక్కడ పరలోకపు గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెల మందను జీవజలముల ధారల యొద్దకు నడిపించును. జీవవృక్షము తన ఫలములను ప్రతినెల అనుగ్రహించును. ఆ చెట్టు యొక్క ఆకులు అవి దేశములకు సేవ చేయుటకు ఉపయోగపడును. “నిరంతరము ప్రవహించు నీటి ధారలున్నవి. ఆ నీరు స్ఫటికమువలె స్పష్టముగా ఉండును. వాటి వెనుక ఊగుచున్న చెట్లు ప్రభువు చేత రక్షింపబడిన వారు నడచుటకు మార్గములపై వాటి నీడ కప్పబడుచున్నది. అక్కడ విశాలముగా నున్న చదునైన ప్రాంతములు సుందరమైన కొండలతో ఏర్పడియున్నవి. సమాధానముతో కూడిన చదునైన భూభాగములు, సజీవ జలముల ప్రక్కన దేవుని ప్రజలు చాలా కాలము యాత్రికులుగా సంచరించినవారు ఒక గృహమును కనుగొందురు” –ఎలెన్ జివైట్, మహా సంఘర్షణ పుట 675.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. సమృద్ధి కలిగిన జీవమునకు చిహ్నముగా వాగ్దాన దేశము ఉన్నట్లు ఊహించుకొనుడి. ఆ జీవమును యోహాను 10:10లో క్రీస్తు తనను వెంబడించిన వారికి వాగ్దానము చేసెను. ఆ సమృద్ధి కలిగిన భూమిలో జీవించుట వలన కలిగే మేలులు రక్షణకు సంబంధించిన దీవెనలుగా ఎట్లు చిత్రీకరించుకొనగలము?
2. ఒక దేశములో పౌరులుగా జీవించుట, ఒకే రకమైన జీవిత విధానములో బ్రతుకుట, ఈ రెండింటి మధ్య ఉన్న బాంధవ్యమేమిటి?
3. ఇతరులు మనకు చేసే వాగ్దానాల విషయములో మానవులముగా తరచు నిరుత్సాహము చెందుదుము. అటువంటప్పుడు ఎందువలన దేవుని యొక్క వాగ్దానములను నమ్మవలెను?
4. మన భవిష్యత్తునకు సంబంధించి, నూతన భూమి వాగ్దానము యదార్థమైనదని ఎట్లు నమ్మగలము?

❋✶❋